# సందేహం తీర్చవయ్యా సాకేతనిలయ రామయ్యా!

వైకుంఠఏకాదశి గొప్ప పర్వదినం. దానినే కొందరు ముక్కోటి ఏకాదశి అనిగూడా అంటారు. ఆనాడు వైకుంఠ ద్వారాలు తీసివుంటాయి. స్త్రీలు పెట్టే సంక్రాంతి రంగవల్లి గూడా అలాగే వధ్యకి వోపలు వేస్తు వేయబడుతుంది జగన్నాధుడు పూరేగి ఒకచోట ఆగుతాడు. దానినిరధయాత్ర అంటారు అప్పుడు రధచక్రానికి టెంకాయకొట్టి పసుపు కుంకుమ పెట్టి ధూపంవేసేవాళ్లు, రధం కిందినించి దూరి అవతలికి పోయే వారూ, మరినమ్మకం యెక్కువైతే జగన్నాధుని రధచక్రం కిందపడేవాళ్లూ, చక్రానికి తల ఆనించేవారూ కనిపిస్తారు, జగన్నాధుడు యెత్తైనరధంలో సింహాసనం మీదుంటాడు కాని జగన్నాధుని కందరూ సమానమే సర్వం జగన్నాధం అంటారు గుండిగతో అన్నవండి తాటాకులచాపలమీదిగానీ, యీతాకుల చాపమీదగానీ కుంభంపోసి, కూరలు వండినవిపోసి లేదా చిక్కని పప్పుపులుసుపోసి బాగాకలిపి రాసిలాగా చేసి దాని మీద దీపం వ్రమిద పెట్టి జగన్నాధునికి దణ్ణంపెట్టి నైవేద్యం పెడతారు ఆ అన్నమంతా పేదలకి ఆకులో పెట్టిపంచుతారు రధంతాళ్లు పట్టుకుని లాగుతూ పూరేగింపు జరుపుతారు పోలీసు శాఖాగూడా తాళ్లుపట్టుకు లాగుతూ కనిపిస్తారు.

రధం ముఖ్యమైన కూడలి స్థలంలో ఆపుతారు జగన్నాధుడే రాముడుగనక, కోరికలు కోరచ్చు, సందేహాలు తీర్చుకో వచ్చు ఇలాచేశావేం నన్ను అని నిగ్గదీయచ్చు, దేవుడు సమా ధాన మిస్తాడు తప్పక దేవుడు వరమిచ్చినా పూజారి వరమీయ

డని సామెత పూజార్లు జనాన్ని తరిమేస్తూవుంటారు చాలామంది సందేహాలుతీరవు దర్శనమౌతుంది అంతే,

అటువంటి పర్వదినాన జగన్నాధునిరధం పెద్దకూడలిలో ఆగింది క్యూలోనిలబడిన భక్తకోటి కక్కొక్కరేవచ్చి దణ్ణంపెట్టి సందేహం తీర్చుకుని వెళ్తున్నారు,

రామయ్యా! దాదాపు డజన్ మంది పిల్లకాయలనిచ్చావు గాని, ఒక్కరివల్లా లాభంలేకుండా చేశావేం చెప్పినమాట విన్నవారులేరు మొగుడు మొద్దులు నరేసం తిండికీతిమ్మరాజూ పనికి పోతరాజూ కళ్లార్పుతూ దణ్ణంపెట్టి అడిగింది ఒకభక్తురాలు

రామయ్యనవ్వుతూ పద్మంలాగా పున్న హస్తంచూపుతూ చెప్పాడు నీతెలివీ, సమర్ధతా, ప్రతిభా పైకిరావాలని నీ అభిలాష, అది తీర్చుకోటానికేమైనా చేశావు, వెంపరలాట ఆగనేలేదు చివరివరకు చేస్తూవచ్చిన పాపపాటేమనగా సంతానం చేతిలో డబ్బు కంటబడగానే అంతాలాగెస్తావు ఆఅలవాటు మాన్చుకో లేదు. పూజారి పురిమి కర్రతో భక్తురాల్ని నెట్టేశాడు.

రామయ్యా! జగన్నాధా! నీవే పరమేశ్వరివని అర్ధం చేసుకునివుపాసించాను, అయినా అలాయిందేం? ఒకబిడ్డా పేరూ ప్రతిష్ఠాతెచ్చుకోలేదు వ్యర్ధులైనారు, అటువంటప్పుడు యెనిమిది మందినెందుకిచ్చావు? పెళ్లాం నాచేతులో చావటంమేమిటి దీర్ఘవ్యాధితో మంచానబడిపోలేదూ నిందనానెత్తిన రుద్దిపోవాలా అని ఒకశాక్తేయుడడిగాడు,

రాముడు మందహాసం చేశాడు.

తనకోసమె తన శతృవు. దాయాది అన్నపిల్లలు పెద్ద చదువులు చదివి, గొప్పవుద్యోగాలుచేస్తు చూస్తూ అసూయతో దహించుకుపోతూ, బిడ్డన్న భార్యానీ నొవ్వనాడేవాడివి. నిన్ను నీవే అడిగితెలుసు కుంటే తెలిసిపోయేది. అంతరాత్మచెప్పేది. ఉపాసనెందుకు చేశావంటే ధనం కీర్తిపదవీ కోరుతూచేశావు అవి లభించాయి వాటిని సద్వినియోగం చేసుకోక, అహం పెంచుకున్నావు నీభార్యా నాదగ్గరకి వచ్చే సమయం ఆసన్న మైంది యెలాపిలిపించాలా అనిచూస్తున్నా. నువ్వు ఆప్రాబ్లమ్ నిసాల్వ్ చేశావు నువ్వే వంపేశావు సులభంగా పిల్లలు యెదురు తిరగటానికి కారణం తల్లేనని, యెవరికోకన్నావని నొప్పనాడుతూ బాదేవ్వటికి, వినలేక భరించలేక నాదగ్గరకొచ్చేపింది నీభార్య నాదగ్గరకి రావటానికి వ్యాధేరాక్కర్లా, మొగుడిచేతు లోనూ పోవచ్చు. పుణ్యం గూడా మూటగట్టు కొచ్చింది. అని నవ్వుతున్నాడు రామయ్యు పూజారి శాస్త్రేయుడిని సెట్టేసి నెక్స్ట అన్నాడు.

నేనందరితో మంచిగా ఫ్రెండ్లీగా వుంటే నవ్వుతూ మాటాడు తూవుంటే అందరూ నన్నుతిడతారేం? అనడిగాడు. అలా అడిగిన వాడు భక్తుడూగాదు. దణ్ణమూ పెట్టలేదు, అడిగే హక్కు యీరోజు వున్నది. అవకాశమాత్వరగా అందింది. యెందుకువరలాలీ? అదీ వుద్దేశం కదులుతూవుంటాడు కాలా డిస్తూవుంటాడు.

నువ్వు నీకోపాన్ని హేళనద్వారా వెల్లడిస్తు అది హాస్యమని నమ్మమంటావు మంచి అంటే హెల్ప్‌ఫుల్ అని నీనిఘంటువులో వుంటే, తమకులొంగలేదని యెదుటి వారు అభిప్రాయపడతారు.

యెవరిడిక్షనరీ వారిది, అంతానీవు చెప్పినట్లు వింటే బాగువడ తారని అనుకుంటూ రాముడనే వాడొకడున్నాడని మరిచావు. తానొకటి తలిస్తే దైవమొకటి తలచును అని గుర్తురాదు నవ్వు నాలుగందాననష్టం ఒక్కోసారి నీనవ్వుకి అర్థం యెదుటివారికి తెలిసిపోతుంది కృష్ణావతారంలో నేను అలాగే నవ్వేవాడిని, నన్ను తిట్టుతూ నేరాలెక్కిస్తు వుండేవారు మాబావభీముడు గదతో నన్ను మోదటానికి మీదికొచ్చాడు అత్తగాంధారి తిట్టింది చేతి వాచీ చూస్తున్న పూజారి సెట్టీశాడు మరొకరు అన్నాడు

జగన్నాధా? రామచంద్రా! నేనెంతో నిష్ఠానియమం కలిగి సనాతనం నిలబెడ్తూ, త్యాగాలు చేశాను అయినాచివరికి లేవలేని స్థితిలో, యిన్ని మాటలు పడుతున్నానేమిటీ? గౌరవం కోల్పోరాదన్నాను ఆచారంవదలరాదనాన్ను అదీతప్పేనా? భక్తురాలు దణ్ణంపెట్టికూలబడింది రథమంతమనిషి సనాతనిష్ఠ

రామయ్య దయతో నవ్వి అభయ ముద్రపట్టాడు

సనాతనం నిలబెడుతున్నావనే, నీభర్తను ముందుగా తెచ్చేశాను వెంటనేనువ్వు ముసుగు సవరించుకునే అవకాశం వ్యర్థం చేయలేదు అందర్నీ గుప్పెట్లో పెట్టుకోవాలి అని సనాతనం చెప్పలేదు అది మంచి ఆలోచనకాదు మంగళసూత్రమమ్మి నష్టపడ్డానని చెప్పుతూ లొంగదీయటం మంచిపద్ధతి కాదు మాఫలేషు కదాచనిష్కామకర్మ చేయాలి బియ్యంబస్తా మోసితెచ్చి యింట్లోదింపి. కూలీయివ్వడేమిటా అని యెదురు చూసినట్టే నీబిడ్డల పున్నతికేదో చేశావు అజ్ఞానంతంలొంగి వుండాలనటం సమంజసమేనా? స్వార్థంగాదూ? నేనుమేలు చేస్తుంటే కృతజ్ఞులైవుంటున్నారా? వాళ్ళిష్టమొచ్చినట్టే చేస్తు

న్నారు నేనూ సనాతనుడనే నీవునాకన్న గొప్పదానివా? నీవు దూషించేవప్పుడు న్యాయంగా తోచింది కాని నీవు దూషణ వినలేకపోతున్నావు షేక్స్పియర్ అనే గొప్పకవి అదే కింగ్‌లియర్ అనేనాటకంలో చెప్పాడు దుషలితాలురాగానే తమ తప్పులేదని అంటారు. చోద్యంగావింటున్న తక్కిన స్త్రీలు నవ్వసాగారు పూజారి పొండి అని చెయ్యివూపాడు లేవలేకపోతున్న దని పది మంది సనాతనస్త్రీలు తడి బట్టలతో వున్నవారు వచ్చి లేవదీసి తీసికెళ్లారు

బ్రిహ్మర్షి వేషంలో వచ్చిన భక్తుడు రాముని దబాయించాడు.

ఇదేమిపని? నేను వేదపురుషుడను, ఋగ్వేదమంతాతేట గీతంలో తెలిగించి లిఖించాను. బ్రిహ్మగీతలు, నారదగీతలు భ్రమరగీతలు పాడుకున్నట్టు మనోజ్ఞంగా తెనిగించాను, చేత పైసాలేకుండా చేశానేం నన్నూ? కన్నతల్లికి సేసచేశాను తక్కిన బిడ్డకెవరూ చూడటానికూడ రాలేదు. వారు పెన్నీలెస్‌రాలేదు వేదస్వరూపుడవుకావా? ధర్మ స్వరూపుడవుకావా? ధర్మ స్వరూపుడనే ఋగ్వేదం తెలిగించావనే, తల్లినిసేవించావనే నీకు తిండీ బట్టా యిల్లూ వుండేట్టుచూశాను మనోవాక్కాయకర్మలలో మనస్పె ముఖ్యం, నిన్నుగన్నతల్లి బై హుక్ అర్‌క్రుక్ ధనార్జన చేసి కలిగినమనిషి అయినప్పుడే నువ్వామె అండచేరావు. ఆమెచేతకానీ లేనప్పుడు నువ్వామెను పట్టించుకోలేదు. యెం దుకు సేవచేస్తూ అంటి పెట్టుకున్నావనగా, తల్లిశతవృద్ధు అయింది ఇంకాయెన్నాళ్లుండ వచ్చింది? ఈమె పోగానే అంతా నీకేదక్కాలని వున్నావు. అంతా అమ్మిరొఖ్ఖంచేసు కుని హస్తినాపురం చేరి ఒకవేపు రాజకీయాలూ, మరోవేపు

వ్యాప్తి చేయాలని ఆలోచిస్తున్నావు. అంతరాంతరాలలో స్వంత పార్టీ పెట్టుకుని దేశాధినేత కావాలనికోరిక చివరికి అంతా వెచ్చించి అంతా అమ్మి కర్మలపేరుతో సోమరులను మేఃపాపు మాఫలేషు కదాచన తేటగీతిలోకి మార్చినవాడివే అత్యాశకు పోయావు కుక్కశంద్రాయి తీర్చింది నదృక్తా! వేదపురుషా! నిష్కామకర్మ చేసివున్నట్టయితే సిరిసంపదలు నిన్నంటుకునేవి అని నవ్వుతున్నాడు రామయ్య.

పూజారి వేదపురుషుని మెట్టిశాడు.

తలెత్తి చూసేప్పటికి జగదేకసుందరివున్నది, పూజారి కళ్ళు నిలబడిపోయాయి.

రాముడు, పూజారికి మతి పోవటం చూసి నవ్వుతున్నాడు.

జగదేకసుందరి మనోహరంగా నవ్వుతూ, కులుకుతూ వూగుతూ అడిగింది కేశరాశి గాలికి కదలాడుతున్నది.

నేనువంచినవాడు నాకెందుకుదక్కలేదు, పెద్దప్రయత్నం చేశాను, అందినట్టే అంది చెయ్యి జారిపోయాడు. కళ్ళు తళతళా మెరుస్తున్నాయి,

వలచాను అనేది భ్రిమ వలవలేదు. వాడిని కొండశిలలాగా చుట్టి పట్టాలని ఆలోచన చేశావు నేళ్లువంచనిదీ వెన్నరాదు. నీకు ఆధివ్యాధులు లున్నాయి అని తెలిసి, కష్టించి పని చేస్తూ సంపాదించుకుంటూ, భూమి మీద వచ్చే ఆదాయం వాడుకుంటూవుండు? నేను నీఆధివ్యాధులు లు కురురుస్తాను యెకుటీ మైండ్‌యీజ్ డెవిల్స్ వర్క్‌షాప్ ఊరికేకూచుంటే వెర్రిమొర్రి

ఆలోచనలొస్తాయి. రానీకు ఎ వుమన్‌తౌవిట్ ఎమాన్ యీజ్ డెవిల్ నేను నీకు అండగా వుంటాను, నాకేమీయివ్వక్కర్లేదు. నేను చెప్పినట్టునడుచుకోవాలి. నాకు భ్రమలేదు. అండ్ ఫర్దట్‌మాటర్ అందం మీదనమ్మకంలేదు బ్యూటీ అండ్‌బ్రెయిన్ కలిసి వుండవు నువ్వుబాగుపడాలనే నావుద్దేశం అని మంచి చెప్పాడు. యెంతవరకూ విన్నావూ యెంత అచరణలో చూపావూ? ఆలోచించు. రాక్షసత్త్వం గెలుస్తుందా? గెలిచిందా? వాడిని బురదలోకిలాగాలని చూస్తున్నారని దూరంగా వంపేశా. నన్ను నమ్మనిదీ నీవేమీ చేయులేవని నీకు తెలియాలి అంటున్నాడు రామయ్య.

నువ్వెంత జేసు నీసమర్థత నాముందు బలాదూర్ నాఅధివ్యాధులే నాకుబాగున్నాయి వూజరిని చూసిపెద్దగా నవ్వుతూ వెళ్లిపోయింది జగదేకసుందరి పూజారికి తెలివి వచ్చింది చూస్తుంటె గుయ్‌ఘుయ్‌మంటూ ఒకభక్తుడొచ్చాడు వీడు మనవాడే అనుకూంటారేమో వసిష్టమొదలైన ఋషులు అనినవ్వుకున్నాడు సందేహమేమిటో అనిచూశాడు

ముక్కుతూ మూల్గుతూ, దగ్గుతూ కుయ్‌కుయ్ మంటున్నాడు భక్తుడు. నాకోరికలెందుకు తీరలేదు, నీభార్యామూలాధార నారాధించాను. బ్రాహ్మముహూర్తానికి లేచి, జపంచేశాను న్యాయంగెలిచేట్టుచూశాను. బాగాలాగగలిగిన అవకాశాలదినా నాకురావల్సిందే తీసుకున్నాను నాబిడ్డలు సంపాదన వరులెందుకు కాలేను తెలియలేను వారిపున్నతికై చాలా వెచ్చించాను

అందతా భేషజం రోటీలాగా చేశావు ధ్యానయేదీ? లోవమెక్కడున్నదీ తెలుసుకున్నావా? న్యాయం గెలిచేట్టు చూశావు

గానీ న్యాయంగాలేవు గౌరవనీయుడననుకుని, నీబిడ్డలీ గౌరవంగా చూడాలని ఆశించావు స్పేర్ దిరాడ్ అండ్ స్పాయిల్ దిచైల్డ్ అనివుక్తి శిక్షలేనిదే యేవిద్య అయినా స్వాధీనమౌతుందా? నేర్పుగా గౌరవంగా నేర్పమన్నావు భాష్యం విన్నావుగానీ సత్యంనమ్మ లేదు సోదరునిరాబడికి కట్టలా వేస్తున్నట్టు, నన్నేకనిబెట్టి చూడాలి అంటే అతని ఆర్జనకి అడ్డుపడ్డటే గాని ఐకమత్యమని పేరుబెట్టావు నువ్వు నిను కాపాడుకుని యితరులని కాపాడాలి దానికి విరుద్ధంగా అందరూ నన్ను కాపాడాలి స్వార్థం బలిసిపోతున్న దనిబుజువైనట్టి అంటున్నాడు రామయ్య.

రామయ్యకి మర్యాద తెలియదు అని భక్తుడుగొణుగుతుండగా మిట్టమధ్యాన్నమైందని భక్తులు నెట్టుకొచ్చారు వారిని ఆపే ఆలవల్లిరిగింది జనసందోహం నెట్టుకువచ్చింది పూజారి భయపడి తప్పించుంపారిపోయాడు

రాముడు జగన్నాధుడై కొయ్యలాగా అయిపోయి, మొండిచేతులు చూపించాడు

మళ్లా వచ్చే వైకుంఠ యేకాదశికే సందేహ నివృత్తి చేస్తాడనుకుంటూ భక్తులు వెళ్ళబట్టారు

-※※-